# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 26.10.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:06

www.vishalabharati.com




# తెలంగాణ టెట్ హాల్‌టికెట్లు విడుదల..

- జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షలు
- ఇప్పటికే సిలబస్ విడుదల చేసిన విద్యాశాఖ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) హాల్‌టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. ఈ మేరకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఈ టీజీ టెట్ 2025 పరీక్షలు జనవరి 2వ తేదీ

..మిగతా 2 లో

# సంక్రాంతి తర్వాతే పంచాయతీ ఎన్నికలు

## ఏర్పాట్లు వేగవంతం చేసిన ఎలక్షన్ కమిషన్

“ పంచాయతీ పోరుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సంక్రాంతి తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పంచాయతీల వారీగా ఓటరు తుది జాబితా విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సైతం సిద్ధం చేశారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణపై తాజాగా దృష్టి సారించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగియగా, ప్రత్యేక అధికారులను నియమించారు. వారి పర్యవేక్షణలో పాలన కొనసాగుతోంది. ఆ గడువు కూడా ముగియడంతో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

- జిల్లాలకు చేరిన బ్యాలెట్ బాక్సులు
- ప్రారంభమైన బ్యాలెట్ పేపర్ల ముద్రణ
- సత్తా చాటేందుకు కాంగ్రెస్ పకడ్బందీ వ్యూహం
- సంక్రాంతికి నాలుగు పథకాల అమలు
- రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, కూలీలకు ఏడాదికి రూ.12,000
- మాజీ సర్పంచుల బిల్లుల చెల్లింపుపైనా కసరత్తు



విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయగా, సిబ్బంది వివరాలను సేకరించడం, బ్యాలెట్ పెట్టెలు సన్నద్ధం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి 70 వేల బ్యాలెట్ బాక్సులు వచ్చాయి. కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి బాక్సులను తెప్పించారు. బ్యాలెట్ బాక్సులకు సంబంధించిన సీళ్లు, చిరునామా ట్యాగ్‌లను ఇప్పటికే ముద్రించారు. వీటిని జిల్లాలకు పంపించారు.

**నాలుగు పథకాలపై ప్రభుత్వం ఫోకస్**

ఎన్నికలకు ముందు పథకాలను అమలు చేయడం ద్వారా వీలైనంతా మైలేజీ పొంది ఎక్కువ స్థానాల్లో విజయం సాధించొచ్చని అధికార పార్టీ ఆలోచిస్తున్నది. అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు నెలకు రూ.వెయ్యి, కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియ ప్రారంభం, పెండింగ్‌లో ఉన్న మాజీ సర్పంచ్‌ల బిల్లుల విడుదల వంటివి ప్లాన్ చేస్తున్నది. ఈ నెల 28న కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వ్యవసాయ కూలీలకు నెలకు రూ.వెయ్యి చొప్పున ఇచ్చే పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నది. ఆరు నెలలకు సంబంధించిన మొత్తాన్ని (రూ.6వేలను) ఒకేసారి ఇవ్వనున్నది. దీనికోసం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ చురుగ్గా సాగుతున్నది. ఇక.. ఆరు గ్యారంటీల్లో రైతు భరోసా ప్రధానమైంది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారు. సంక్రాంతి తరువాత వీరి ఖాతాల్లో నిధులు

..మిగతా 2 లో

**మూడు విడతలుగా ఎన్నికలు..**

గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించాలని నిర్ణయించింది. ఆ ప్రకారం ఒక్కో జిల్లాలో మండలాలకు మూడు విడతలుగా ఎలక్షన్స్ నిర్వహిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,815 గ్రామ పంచాయతీలు ఉండగా, వీటిల్లో వార్డులు 1.14 లక్షల వార్డులు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.67 కోట్ల ఓటర్లు ఉన్నారు. వీటికి అదనంగా 10 % బ్యాలెట్ పేపర్లను ముద్రించనున్నట్లు తెలుస్తోంది.

# డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్‌చెయ్యొద్దు

- తెలంగాణ హైకోర్టులో కేటీఆర్‌కు ఊరట
- కౌంటర్ పిటిషన్ వేసిన ఏసీబీ
- అల్లు అర్జున్ కేసులో విచారణ వాయిదా

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

ఫార్ములా ఈకార్ రేసు వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వల్ప ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయవద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31 వరకు పొడిగించింది. కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం ధర్మాసనం విచారణ జరిపింది. మరోవైపు హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దంటూ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ కౌంటర్‌పై కేటీఆర్

..మిగతా 2 లో





## కానిస్టేబుల్ వేధింపులు..
# పీహెచ్‌డీ విద్యార్థిని సూసైడ్

- సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో వైరల్
- ముగ్గురు నిందితుల అరెస్ట్
- తండ్రి చేసిన తప్పుకు కూతురు బలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు

..మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్లు పెంచకుంటే.. పంచాయతీ
# ఎన్నికలు జరగనివ్వం

- 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు
- జనవరి3న హైదరాబాద్‌లో భారీ సభ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:


కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుంటే తాము ఎన్నికలు జరగనివ్వబోమని

..మిగతా 2 లో

# కృష్ణా నీళ్లపై ఏపీ మెలిక

- తీవ్ర అభ్యంతరం తెలిపిన తెలంగాణ
- ట్రిబ్యునల్‌లో కౌంటర్ పిటిషన్ దాఖలు
- ఉద్దేశపూర్వకంగా వాయిదా అడుగుతోందని ఆగ్రహం

..మిగతా 2 లో



## తెలంగాణ నేతలకు
# టీటీడీ గుడ్‌న్యూస్

- ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుమతి
- తమకు అవమానం జరుగుతోందని రాష్ట్ర నేతల ఫైర్
- వారంలో 2 రోజులు అవకాశం కల్పిస్తూ నిర్ణయం

2 లో



# అర్వింద్ vs రఘునందన్

- బీజేపీ అధ్యక్ష రేసులో ఇద్దరు ఎంపీలు
- సంక్రాంతి లోపు కొత్త బాస్ ఖరారు
- ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్న ఇద్దరు నేతలు
- కొత్త అధ్యక్షుడిపై పార్టీలో జోరుగా చర్చ
- దేశవ్యాప్తంగా సంస్థాగత ఎన్నికల హడావుడి
- బీసీ నేతల వైపే అధిష్ఠానం మొగ్గు

“ *తెలంగాణ బీజేపీ కొత్త బాస్‌ఎవరు..? ప్రస్తుతం రాష్ట్ర పార్టీలో ఈ చర్చ జోరందుకుంది. మొన్నటి వరకూ ఈటల పేరు ప్రముఖంగా వినిపించింది. ఆయనకే పార్టీ పగ్గాలు కట్టబెడతారని జోరుగా చర్చ సాగింది. అయితే ప్రస్తుతం కొత్త పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఎంపీలు అర్వింద్, రఘునందన్‌అధ్యక్ష పదవి కోసం తీవ్ర స్థాయిలో పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇద్దరు నేతలు ఢిల్లీలో లాబీయింగ్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీరిద్దరిలో ఎవరో ఒకరికి పదవి కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీజేపీలో దేశ వ్యాప్తంగా సంస్థాగత ఎన్నికల హడావిడి నడుస్తోంది. కమిటీల ఎన్నికల కసరత్తు జోరుగా జరుగుతోంది. కింది స్థాయి కమిటీల సంగతి ఎలా ఉన్నా.. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎవరవుతారంటూ పార్టీలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. అందునా.. ప్రత్యేకించి తెలంగాణ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయటికి వస్తూ.. ఉత్కంఠ పెంచుతున్నాయి. ఈసారి రాష్ట్రం మీద బీజేపీ అధిష్టానం స్పెషల్ ఫోకస్ చేస్తోందన్న వార్తల నడుమ తెలంగాణ బీజేపీకి కొత్త సారధిగా ఎవరు వస్తారన్న సస్పెన్స్ నెలకొంది. ఇక పార్టీలో అంతర్గతంగా

..మిగతా 2 లో




## 11 వేల వీఆర్వో పోస్టుల భర్తీకి
# గ్రీన్ సిగ్నల్..!

- త్వరలో నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు
- గతంలో పనిచేసిన వారికీ ప్రాధాన్యం
- 7వేల మంది కొత్త వారికి అవకాశం

2 లో

# సంక్రాంతి తర్వాతే పంచాయతీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

జమ చేయనున్నది. ఈనెల 30న జరగనున్న కేబినెట్‌సమావేశంలో మార్గదర్శకాలకు ఆమోదముద్ర వేయనున్నది. ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో భారీ సంఖ్యలో రైతులను సంతృప్తి పర్చవచ్చని అధికార పార్టీ ఆలోచన. అలాగే ఇందిరమ్మ సంక్రాంతికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నారు. మొదట స్థలాలు ఉన్న వారికి కేటాయిచనున్నారు. అలాగే జనవరి మొదటి వారంలో రేషన్‌కార్డుల దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించనున్నారు. సంక్రాంతి తర్వాత అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించనున్నారు.

# డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్‌చెయ్యొద్దు

మొదటిపేజీ తరువాయి

తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు.

విచారణ సందర్భంగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి కౌంటర్ దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించింది. ఏసీబీ దాఖలు చేసిన కౌంటర్‌నే దాన కిషోర్ కౌంటర్‌గా పరిగణలోకి తీసుకోవాలా అని అదనపు అడ్వకేట్ జనరల్‌ను కోర్టు ప్రశ్నించింది. కౌంటర్‌పై నిర్ణయాన్ని తెలపడానికి అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి సమయం కోరారు. ఈ నెల 30వ తేదీ వరకు అరెస్టు చేయొద్దంటూ జారీ చేసిన ఉత్తర్వులను తదుపరి విచారణ వరకు పొడిగించాలని, కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరడంతో న్యాయమూర్తి అంగీకరిస్తూ 31వ తేదీ వరకు పొడిగించారు. తదుపరి విచారణను కూడా ధర్మాసనం అదేరోజుకు వాయిదా వేసింది.కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై ఈ నెల 20న హైకోర్టు విచారణ జరిపింది. ఫార్ములాఈ కార్ రేస్ కేసులో తనపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కేటీఆర్ పిటిషన్ వేశారు. అయితే ఈ కేసులో ప్రాథమిక దర్యాప్తు పూర్తైనందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు.

ఇరు వైపులా వాదనలు విన్న న్యాయస్థానం కేటీఆర్‌ను ఈ నెల 30 వరకు అరెస్ట్ చేయవద్దని ఏసీబీని ఆదేశించింది. ఈ నెల 27న కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాల ప్రకారం ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. పరిశీలించిన ధర్మాసనం కేటీఆర్‌ను ఈ నెల 31 వరకు అరెస్ట్ చేయవద్దని ఉత్తర్వులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

అల్లు అర్జున్‌పిటిషన్‌పై విచారణ వాయిదా

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై విచారన ఈ నెల 30కి వాయిదా పడింది. శుక్రవారంతో ఆయన 14 రోజుల రిమాండ్ గడువు ముగిసింది. దీంతో ఆయన వర్చువల్ గా( వీడియో కాన్ఫరెన్సు ద్వారా) విచారణకు హాజరయ్యారు. బెయిల్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని పోలీసులు కోరడంతో ఈ నెల 30వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు న్యాయమూర్తి ప్రకటించారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచకుంటే.. పంచాయతీ
# ఎన్నికలు జరగనివ్వం



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడంపై ఆలోచన చేయాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీల అమలు కోసం జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు 40కిపైగా బీసీ కుల సంఘాలకు చెందిన నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీల సమస్యలు, హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిండానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, కానీ ప్రధాన డిమాండ్‌గా ఉన్న బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు జరిపేందుకు వీలు లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వబోమని తేల్చిచెప్పారు. రాబోయే రోజుల్లో చేపట్టే జనగణనలో భాగంగా బీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతామన్నారు. అలాగే జనవరి 3న నిర్వహించబోయే సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. మరోవైపు బీసీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ హయంలో ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడంపై ధ్వజమెత్తారు. ఈ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.



## కానిస్టేబుల్ వేధింపులు..
# పీహెచ్‌డీ విద్యార్థిని సూసైడ్

మొదటిపేజీ తరువాయి

తిరిగివ్వాలని దీప్తిని వేధించడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలివీ. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది.సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు.

# కృష్ణా నీళ్లపై ఏపీ మెలిక

- తీవ్ర అభ్యంతరం తెలిపిన తెలంగాణ
- ట్రిబ్యునల్‌లో కౌంటర్ పిటిషన్ దాఖలు
- ఉద్దేశపూర్వకంగా వాయిదా అడుగుతోందని ఆగ్రహం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కృష్ణా ట్రిబ్యునల్ ముందు ఆంధ్రప్రదేశ్ వాదనలపై తీవ్రంగా అభ్యంతరం తెలిపింది తెలంగాణ ప్రభుత్వం. ఈనెల 6న కృష్ణా ట్రిబ్యునల్ ముందు ఏపీ ప్రభుత్వం వినిపించిన వాదనలపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ శుక్రవారం కౌంటర్‌ను దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం కృష్ణా జిల్లాలను అదనంగా వినియోగించుకోవడానికి కొత్త తీర్పులో జాప్యం కావడానికి ఉద్దేశ పూర్వకంగా వాయిదాలు అడుగుతుందని, తప్పుడు వాదనలను వినిపిస్తుందని తెలంగాణ నీటి పారుదల శాఖ పేర్కొంది. కృష్ణా నది ఏపీ పరివాహక ప్రాంతం తక్కువగా ఉన్నప్పటికీ అధికంగా నీటిని వాడుకుంటుందని తెలంగాణ తెలిపింది. పరివాహక ప్రాంతం ఆధారంగా కేటాయింపులు చేయాలని తెలంగాణ కోరుతుంది. నెట్టెంపాడు, ఏఎంఆర్ పీ నుంచి నీటిని తరలించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. కృష్ణా ట్రిబ్యునల్ ఆపరేషనల్ ప్రోటోకాల్స్‌పై ఏపీ తరపు సాక్షిని క్రాస్ ఎగ్జామినేషన్ చేసే ప్రక్రియ ముగిసింది. తెలంగాణ వేసిన ఇంటర్ లోకేటరీ అప్లికేషన్ (ఐఏ) పై కౌంటర్ దాఖలు చేయాడానికి ఏపీకి రెండు వారాల గడువు ఇచ్చింది. జనవరి 16, 17 తేదీల్లో తదుపరి విచారణ జరగనుంది.

## 11 వేల వీఆర్వో పోస్టుల భర్తీకి
# గ్రీన్ సిగ్నల్..!

- త్వరలో నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు
- గతంలో పనిచేసిన వారికీ ప్రాధాన్యం
- 7వేల మంది కొత్త వారికి అవకాశం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో మళ్లీ వీఆర్వో వ్యవస్థ రానుంది. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ప్రతీ తెలంగాణలో గ్రామ రెవెన్యూ అధికారులను మళ్లీ నియమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ధరణి స్థానంలో భూ భారతిని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అందుకు గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలంగా ఉండాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే మళ్లీ గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండేలా జూనియర్ రెవెన్యూ అధికారిజేఆర్ఓ పేరుతో పోస్టులను భర్తీ చేయనున్నట్లు సమాచారం. ఇక రాష్ట్రంలో మొత్తం 10911 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. ప్రతి గ్రామానికి ఒక జేఆర్ఓను నియమించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్నట్లు తెలుస్తోంది. వీఆర్వో వ్యవస్థ రద్దుకు ముందు గతంలో ఆ ఉద్యోగాల్లో పనిచేసినవారు.. వీఆర్ఏలుగా పనిచేస్తూ వివిధ శాఖల్లోకి డిప్యూటేషన్ మీద పంపించిన వారికి ఈ జేఆర్ఓ నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇక డిగ్రీ అర్హత కలిగి గతంలో వీఆర్వో, వీఆర్ఏలను పనిచేసిన వారిని నేరుగా ఈ పోస్టుల కోసం రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

2022 కు ముందు తెలంగాణలో 5 వేల మందికిపైగా వీఆర్వోలు ఉండేవారు. రెవెన్యూ శాఖలో పెరిగిపోతున్న అవినీతిని కట్టడి చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఏకంగా వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అప్పటివరకు వీఆర్వోలుగా పనిచేస్తున్నవారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి డిప్యూటేషన్‌పై పంపించింది. దాదాపు 70 మంది వీఆర్వోలు కోర్టును ఆశ్రయించగా వారంతా ప్రస్తుతం రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్నారు. మిగతా వారంతా వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లుగా పంపించేశారు. ఈ నేపథ్యంలో పాత వారికి అవకాశం కల్పించడంతో పాటు కొత్తగా 7వేల మందిని రిక్రూట్ చేసుకునేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# అర్వింద్ vs రఘునందన్

మొదటిపేజీ తరువాయి

అయితే.. చెప్పే పనేలేదు. ఏ ఇద్దరు నాయకులు కలిసినా కొత్త అధ్యక్షుడి గురించే చర్చ జరుగుతోంది. దూకుడుగా ఉండే నేతలకే ఈసారి పదవి దక్కుతుందన్న ప్రచారం సాగుతోంది. ప్రస్తుత చట్ట సభల సభ్యుల్లో ఎవరో ఒకరు ఖచ్చితంగా రాష్ట్ర అధ్యక్షుడు అవుతారని భావిస్తున్నాయి పార్టీ వర్గాలు. అందులోనూ.. ఎమ్మెల్యేల కన్నా ఎంపీలకే ఛాన్స్ ఎక్కువన్నది తెలంగాణ బీజేపీలో అంతర్గత చర్చ జరుగుతోంది. ప్రస్తుతం పార్టీలో మూడు పేర్లు గట్టిగా వినబడుతున్నాయి. ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు రేస్‌లో ఉన్నారన్నది బీజేపీ వర్గాల సమాచారం. అయితే అర్వింద్, రఘునందన్‌రావు పేర్లు ఢిల్లీ పెద్దల పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఇద్దరు కూడా పార్టీ పెద్దలకు తమ మనసులోని మాట చెప్పుకుని ఎవరి స్టైల్‌లో వారు లాబీయింగ్ చేస్తున్నారన్నది అంతర్గత సమాచారం. అయితే పార్టీ అధిష్టానం ఈసారి బీసీ నేతకు అధ్యక్ష పదవి కట్టబెట్టే ఆలోచనలో ఉన్నట్లు మొన్నటి దాకా చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు ఎవరా అన్నది సస్పెన్స్‌గా మారింది.

# తెలంగాణ నేతలకు టీటీడీ గుడ్‌న్యూస్

- ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుమతి
- తమకు అవమానం జరుగుతోందని రాష్ట్ర నేతల ఫైర్
- వారంలో 2 రోజులు అవకాశం కల్పిస్తూ నిర్ణయం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ నేతలకు టీటీడీ శుభవార్త చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించక పోవడంపై గత కొద్ది రోజులుగా వస్తోన్న విమర్శలు టీటీడీ చెక్ పెట్టింది. స్వామి దర్శనానికి వారానికి రెండుసార్లు.. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలను అనుమతించాలని నిర్ణయించింది. కాగా, గత కొద్ది రోజులుగా తెలంగాణ నేతలు ఈ అంశంపై విమర్శలు చేస్తున్నారు. శ్రీవారి దర్శనానికి వెళ్తే తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని.. తమ సిఫారసు లేఖలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలపై చిన్న చూపు చూస్తున్నారని మండిపడ్డారు. దీనిపై అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ నేతలు సైతం అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని టీటీడీ పునఃపరిశీలించింది. ఆ లేఖలను అనుమతించాలని టీటీడీ బోర్డులోని మెజార్టీ సభ్యులు కోరారు. దీంతో వారానికి రెండుసార్లు సిఫారసు లేఖలను అనుమతిస్తూ టీటీడీ బోర్డు నిర్ణయించింది.

నిర్లక్ష్యం సరికాదన్న మంత్రి కొండా సురేఖ

మరోవైపు, టీటీడీపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో తెలంగాణ నుంచి వచ్చిన భక్తులకు తిరుమలలో ప్రాధాన్యత ఉండేదని.. కానీ ఇప్పుడు నిర్లక్ష్యానికి గురవుతున్నారని అన్నారు. శ్రీశైలం మల్లన్నను ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. మా దురదృష్టం వల్ల శ్రీశైలం కోల్పోయాం.. ఆంధ్రకు ఇవ్వాల్సి వచ్చింది. మా తెలంగాణ భక్తుల మీద టీటీడీ ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలి. టీటీడీ తరపున తెలంగాణలో ధర్మ ప్రచార, నిధులను కేటాయించాలి. గతంలో టీడీపీ హయాంలో తెలంగాణ విషయంలో ఎలాంటి నిబంధనలు అమలు చేశారో.. ఇప్పుడు కూడా వాటినే అమల్లోకి తీసుకురావాలి. తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోంది. తెలంగాణలో ఆలయాలు, కల్యాణ మండపాల నిర్మాణాల కోసం టీటీడీ ముందుకురావాలి. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీ సీఎం చంద్రబాబుతో టీటీడీ అంశాలపై చర్చించారని మంత్రి పేర్కొన్నారు.

# బిర్యానీలు తెగ తినేశారు..

- సెకనుకు 3 చొప్పన ఆర్డర్
- రికార్డు సృష్టించిన హైదరాబాద్
- వార్షిక నివేదికలో తెలియజేసిన జొమాటో

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

స్నేహితులు కలిస్తేనో.. ఇంట్లో వంటచేసుకోని సందర్భాల్లోనో బయట ఫుడ్‌ను ఎక్కువగా ఆర్డర్ చేస్తుంటారు. అలాంటప్పుడు అందరు ఠక్కున చెప్పేది బిర్యానీ. దేశవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి ఉంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జోమాటో వెలువరించిన వార్షిక నివేదికలోనూ ఇదే తేలింది. ఈ ఏడాది తమ దగ్గర డెలివరీ అయిన ఫుడ్ డెలివరీల్లో బిర్యానీ టాప్ ప్లేస్‌లో నిలిచిందని రిపోర్ట్ ఇచ్చింది. 2024 ఏడాదికి సంబంధించి హియర్ ఎండ్ రిపోర్టును జోమాటో విడుదల చేసింది. ఇందులో అత్యధికంగా డెలివరీ చేసిన ఫుడ్ ఐటమ్స్‌లో డైలీ ట్రెండ్స్‌ను ప్రస్తావించింది.

జోమాటాలో వరుసగా తొమ్మిదోవ ఏడాది కూడా బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఈ ఏడాది అత్యధికంగా తొమ్మిది కోట్ల బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లు కంపెనీ తెలిపింది. అంటే సగటున ప్రతిసెకనుకు మూడు బిర్యానీల చొప్పున డెలివరీ చేసినట్లు జోమాటో తన నివేదికలో తెలిపింది. మరో ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫాం స్విగ్గీలో కూడా బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలిచింది. దీంతో బిర్యానీకి ఉన్నా క్రేజ్ అర్థం చేసుకోవచ్చు. బిర్యానీల తర్వాత అత్యధికంగా డెలివర్రీ అయిన ఫుడ్ ఐటమ్ పిజ్జా. మొత్తం. 5. 84 కోట్ల పిజ్జాలను దేశ వ్యాప్తంగా డెలివరీ చేసినట్లు తెలిపింది. జోమాటో వేదికగా 77 లక్షల కప్పుల టీ, 74 లక్షల కాఫీని డెలివరీ చేసినట్లు హియర్ ఎండ్ రిపోర్ట్‌ను జోమాటో ఇచ్చింది.

# న్యూ ఇయర్ గ్రీటింగ్స్‌ను క్లిక్ చేస్తే అంతే..

- మీ అకౌంట్ల నుంచి పైసలు పోయినట్టే
- భారీ సైబర్ దోపిడీకి ప్లాన్..
- ఏపీకే ఫైల్స్ పట్ల అలెర్ట్ గా ఉండాలి
- టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కీలక సూచనలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

న్యూ ఇయర్ గ్రీటింగ్స్ పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. 'ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నావారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు. ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుంది. న్యూ ఇయర్ విషెస్ ఫొటోలు, మెసేజ్ లను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవు.

ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్ (ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోతుంది. బ్యాంకు అకౌంటి వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సం వత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది. అంతా జాగ్రత్తగా ఉండాలి' అని సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తెలంగాణ టెట్ హాల్‌టికెట్లు విడుదల..

మొదటిపేజీ తరువాయి

నుంచి ప్రారంభం అవుతాయి. జనవరి 20వ తేదీతో ముగుస్తాయి. ఈ మేరకు ఇప్పటికే విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అధికారిక వెబ్ సైట్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.విద్యాశాఖ ఇప్పటికే ప్రకటించిన టీజీ టెట్ పూర్తిస్థాయి షెడ్యూల్ ప్రకారం..వచ్చే సంవత్సరం 2025 జనవరి 8, 9, 10, 18 తేదీల్లో టెట్ పేపర్1 పరీక్ష నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో పేపర్ 2 పరీక్ష నిర్వహిస్తారు. రెండు సెషన్లలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే తెలంగాణ విద్యాశాఖ టీజీ టెట్ సిలబస్ కూడా విడుదల చేసింది.



## కాంగ్రెస్ సేవాదళ్ యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా సాయితేజ నియామకం

- నియామకం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు తెల్ల శ్రావణ్ కుమార్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యువజన విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రానికి చెందిన మడుపు సాయి తేజ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు తెల్ల శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నడుచుకుంటానని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజు నాయక్" కు సేవా రంగంలో డాక్టరేట్ పురస్కారం

- మాజీ సర్పంచ్ కు దక్కిన అరుదైన గౌరవం
- డాక్టరేట్ తనపై మరింత బాధ్యతను పెంచింది
- నేడు తమిళనాడులో డాక్టరేట్ అందుకొనున్న రాజునాయక్
- హర్షం వ్యక్తం చేస్తున్న నందివనపర్తి గ్రామస్తులు



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన వర్త్యావత్ రాజు నాయక్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు "తమిళనాడు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ" నుండి డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేయనున్నారు. రాజు నాయక్ గత 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. నందివనపర్తి గ్రామానికి గతంలో సర్పంచ్ బాధ్యతలు చేపట్టి పేదరికంలో ఉన్న వారికి అన్ని తానై అండగా నిలిచాడు. ఆయన చేస్తున్న ప్రజాసేవను గుర్తించి తమిళనాడు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ మేరకు తమిళనాడులో నేడు ఆయన గౌరవ డాక్టరేట్ ను అందుకొనున్నారు. ప్రస్తుతం రాజు నాయక్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులుగా ఉన్నారు. గ్రామంలో ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాల తోపాటు విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా ఉంటూ తనదైన శైలిలో ప్రజా నాయకునిగా ముద్ర వేసుకున్నారు. తన మాతృమూర్తి పేరున ఫౌండేషన్ స్థాపించి పేద విద్యార్థులకు విద్య అందించేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ తనకు గౌరవ డాక్టరేట్ లభించడం సంతోషంగా ఉందని ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ప్రజాసేవ కోసం తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



## దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టకు మన్మోహన్ సింగ్

- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన బండి రమేష్

**కూకట్ పల్లి విశాలభారతి:** భారతదేశం ఆర్థికంగా ఇంత పటిష్టంగా ఉండటానికి కారణం నాడు ప్రధానిగా ఆర్థిక మంత్రిగా రిజర్వు బ్యాంకు గవర్నర్గా డాక్టర్ మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి బండి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వనరులు పూర్తిగా అడుగంటి పోయిన పరిస్థితుల నుండి దేశం ఆర్థికంగా సగర్వంగా తలెత్తుకునే స్థాయికి చేరడం వెనక మన్మోహన్ సింగ్ కృషి ఎంతో ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు బండి రమేష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు మరియు బ్లాక్ అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ సెల్ మరియు బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

- గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక వ్యవస్థ నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి, కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదని అన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని, భారతదేశ పురోగతికి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వారు మన్మోహన్ సింగ్ వారి మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు, ఆయన దేశానికి చేసిన కృషి దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కులుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ గారికి దక్కిందన్నారు, విద్యా హక్కు చట్టం,సమాచార హక్కుల చట్టం,ఆహార భద్రత చట్టం ,ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు మన్మోహన్ సింగ్ గారి కాలంలోనే అమల్లోకి వచ్చాయన్ని గుర్తు చేశారు, చిత్త శుద్ధి, ప్రజాసేవ పట్ల అంకిత భావం, దేశానికి ఆయన చేసిన సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు, ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు.



## 'సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి'

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ యాదయ్య, సామేల్

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నంలో శనివారం, ఆదివారం జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, సామేల్ పిలుపునిచ్చారు. భారత్‌గార్డెన్స్‌లో మహాసభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదయ్య, సామేల్ మాట్లాడుతూ పేదలు, కార్మికులు, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయంతో అంకితభావంతో సీపీఎం ఉద్యమిస్తుందని అన్నారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులపై, రాష్ట్రాల హక్కులపై, భారత రాజ్యాంగంపై దాడి జరుగుతోందన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ అంబేద్కర్ చౌరస్తాలో జరిగే బహిరంగ సభ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, డీజీ నరసింహారావు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కందుకూరి జగన్, నరసింహ, శ్యాంసుందర్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ్, నాయకులు జగన్, వీరేష్, స్వప్న, బుగ్గరాములు, ప్రకాష్‌కారత్, శంకర్, స్వామి, యాదగిరి, చరణ్, దశరథ, రజాక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది

- సంతాప సభలో పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, విశాలభారతి:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన భారతదేశపు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పాయం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పాయం మాట్లాడుతూ ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దిగ్భ్రాంధికి గురి చేసిందని దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కురపాటి సౌజన్య, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో మన్మోహన్ సింగ్ ది కీలకపాత్ర

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో మన్మోహన్ సింగ్ ది కీలకపాత్ర అని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాతి ప్రదీప్ గౌడ్ అన్నారు. శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ చౌరస్తాలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ... యువజన కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు, డాక్టర్ మన్మోహన్ సింగ్ యొక్క దేశ సేవలను స్మరించారు.ఆయన ప్రధానిగా భారత ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో కీలకపాత్ర పోషించిన ఘనతను కొనియాడారు,ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పన్నీరు పవన్ కుమార్,మహ్మద్ అక్రమ్,యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ యూనస్,దేవుడు సాయి మహేష్ కుమార్,ఎండీ జాకీర్,ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సోను పాషా,శ్రీకాంత్,ప్రణీత్ మరియు ఇతరులు పాలగొన్నారు.

## భూ భారతి.. రైతు నెత్తిన సర్వే పిడుగు

- కొనాలన్నా, అమ్మాలన్నా సర్వే తప్పనిసరి
- సర్వేయర్ కొలిచి మ్యాప్ ఇస్తేనే రిజిస్ట్రేషన్
- పైరవీలు, అవినీతికి ఆస్కారం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** భూ భా(హా)రతి రైతు నెత్తిన సర్వే పిడుగు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. భూమి అమ్మాలన్నా, కొనాలన్నా డిజిటల్ సర్వే తప్పనిసరిగా మారిందని, సర్వేయర్ కొలిచి మ్యాప్ ఇస్తేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేస్తారని, ఆ బాధ్యతంతా రైతుదేనని కొత్త చట్టంలో నిబంధన పెట్టడంతో పెను సమస్యగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. మండలాల్లో సగటున రోజుకు 15 భూ రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, తాజా నిబంధనతో రోజుకు 2 రిజిస్ట్రేషన్లూ గగనమేనని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 250 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారని, సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉండగా, వారి డిమాండ్ కారణంగా పైరవీలు, అవినీతికి ఆస్కారం ఉందని ఆరోపించారు. అదనపు చార్జీ చెల్లించినా.. చేయితడపక తప్పని స్థితి తలెత్తనుందని, సర్వేతో నష్టాలు, కష్టాలు తప్పవన్నారు. సర్వే కోసం రైతు అదనంగా ఫీజు చెల్లించాలని, సర్వే చేయాలని అధికారులను బతిమాలుకోవాల్సిన పరిస్థితి వస్తుందని, కొలతలు, మ్యాప్ వచ్చే వరకు రిజిస్ట్రేషన్ జరగదని, సర్వే తర్వాత ఎంతోకొంత ముట్టజెప్పాల్సి వస్తుందని, రిజిస్ట్రేషన్ రైతుకు అత్యవసరమైతే డిమాండ్ మేర చెల్లించాలని కేటీఆర్ ఆరోపించారు.

# రూపాయి ఢమాల్

■ జీవనకాల కనిష్ఠం 85.48కు పతనం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

రూపాయి ఆపసోపాలు కొనసాగుతున్నాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే, రోజురోజుకూ బలహీనపడుతున్న రూపాయి, శుక్రవారం ఇంట్రాడేలో తాజా జీవనకాల కనిష్ఠమైన 85.81ను పరీక్షించింది. చివరకు 21 పైసలు కోల్పోయి 85.48 వద్ద ముగిసింది. రూపాయి క్షీణించడం ఇది వరుసగా తొమ్మిదో రోజు కావడం గమనార్హం. ఈ ఏడాది జూన్ 4 తర్వాత రూపాయికిదే అతిపెద్ద ఒకరోజు నష్టం. నాన్ డెలివరబుల్ ఫార్వర్డ్స్ (ఎన్‌డీఎఫ్) మార్కెట్‌లో డాలర్‌కు బలమైన గిరాకీ లభిస్తుండటం రూపాయి క్షీణతకు కారణమవుతోంది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రంగంలోకి దిగడంతో శుక్రవారం చివర్లో రికవరీ వచ్చిందని ఫారెక్స్ విశ్లేషకులు చెబుతున్నారు.





# మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు

■ తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు చిత్తారి సోమన్న

డోర్నకల్, విశాలభారతి:

శుక్రవారం రోజున చిన్నగూడురు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు వారు మాట్లాడుతూ అపర చాణక్యుడు ఆర్థిక వేత్త, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, ఆధార్ కార్డు ,3g,4g సేవల అనుసంధానం, ఆహార భద్రతా చట్టం వంటి సంస్కరణల తో దేశ పురోగతిని మార్చి,దేశప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందిన భారత మాజీ ప్రధాని గౌరవ మీయులు శ్రీ మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటు. ఆయన పవిత్రమయిన ఆత్మకు శాంతి చేకూరాలని చిన్నగుడురు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరపున ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు కేసముద్రం మార్కెట్ డెరైక్టర్ ఆవుల శ్రీనివాస్,పట్ల కిరణ్ దాసారి శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి ఉద్యమం కారులు చిత్తారి సోమన్న,గంగరబోయిన శ్రీనివాస్ యాదయ్య వెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

■ సిపిఐ నాయుడు విజ్ఞప్తి

పాలకీడు, విశాలభారతి:

ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు నల్లగొండ ఎన్ .జి కాలేజీలో జరగనున్న సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు పాలకవీడు మండలం గుండె బోయిన గూడెంలో బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాలలో సిపిఐ ది మహోజ్వల పోరాట చరిత్ర అని, బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా మహత్తర పోరాటాలు నడిపిందని, సంస్థానాల విలీనంలో ప్రధాన పోరాట పాత్ర కమ్యూనిస్టు పార్టీది అని, భారతదేశంలో అతిపెద్దదైన నైజం సంస్థానం అత్యంత నికృష్ట పరిస్థితుల్లో ఉండేదని వెట్టి చాకిరి, తీవ్రమైన దోపిడీ, లక్షలాది ఎకరాల భూ కేంద్రీకరణ ప్రజలను తీవ్ర దరిద్రానికి గురిచేసిందని అన్నారు. సిపిఐ నాయకత్వంలో మహత్తర తెలంగాణ రైతాంగపోరాటం జరిగిందని, తద్వారా 10 లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు పంపిణీ చేసిన ఘన చరిత్ర సిపిఐది అని ఆయన అన్నారు. ఆయన వెంట పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య, శెట్టి సైదులు ఉన్నారు.



# అంబిటస్ ది స్కూల్లో ఘనంగా కార్నివాల్ వేడుకలు

చౌటుప్పల్, విశాలభారతి:

పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డులోని అంబిటస్ ది స్కూల్లో 2024 డిసెంబర్ 24న కార్నివాల్ సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్నివాల్ ఈవెంట్ ల ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి ఈవెంట్ లు దోహదపడతాయని అన్నారు. ఈ ఈవెంట్ లో విద్యార్థులు ఫుడ్, హ్యాండ్ క్రాఫ్ట్, విజ్ఞాన శాస్త్రాలను ప్రదర్శించే అకాడమిక్ స్టాల్స్ ని ఏర్పాటుచేసి వాటి గురించి చక్కగా వివరించారనీ అన్నారు. ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా సృజనాత్మకతతో నిండాయి అన్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గేమ్ జోన్‌లో చిన్నారులు ఆటలాడుతూ సందడి చేశారని తెలిపారు. డాన్స్ ఫ్లోర్, క్యాంపైర్ వంటివి కార్నివాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాజికల్ డాన్స్ ఫ్లోర్ లో బ్రేక్ డ్యాన్స్‌లో పాల్గొని విద్యార్థులు ఆనందంగా గడిపారని అన్నారు. ఈ గ్రాండ్ కార్నివాల్ కేవలం పండుగ వేడుక కంటే ఎక్కువగా కమ్యూనిటీ బాండింగ్, ఓవరాల్ డెవలప్మెంట్ విషయంలో విద్యార్థులకు అధికంగా ఉపయోగపడిందని అన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులను, ఈవెంట్ విజయవంతానికి కృషి చేసిన స్కూల్ సిబ్బందిని చైర్మన్ జైపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ అంబిటస్ స్కూల్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే విద్యార్థులకు విద్యతోపాటు స్పోర్ట్స్, కార్నివాల్ లాంటి ఈవెంట్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

■ కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

■ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి పరామర్శ

పటాన్ చెరు,విశాలభారతి:

కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ భరోసా ఇచ్చారు. శుక్రవారం పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వద్దే కృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి, చికిత్స అనంతరం కొడకంచి లోని ఆయన నివాసానికి తిరిగి వచ్చారు. విషయం తెలుసుకుని వద్దే కృష్ణ ఇంటికి వెళ్లి నీలం మధు యోగక్షేమాలు అడిగి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు. చికిత్స చేసుకుని వచ్చిన వద్దే కృష్ణ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం..**

**- రెండు నిమిషాలు మౌనం పాటించిన నీలం మధు, కాంగ్రెస్ శ్రేణులు**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి ఎంతో ఉపయోగ పడ్డాయని గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించి నాయకులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్, సీతారాం, నరసింహ, రామకృష్ణ, మాణిక్ రావు, శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్, గణేష్, రాము, బిక్షపతి, వెంకటేశ్, నర్సింలు, ఎల్లయ్య, సురేష్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు

నూతనకల్, విశాలభారతి:

నూతనకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల రూపకర్త గా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, ఆర్థిక మంత్రి గా, భారత దేశ ప్రధానిగా విశిష్ట సేవలు అందించిన మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరనిలోటు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న , గుగులోతు కృష్ణా నాయక్ , మండల కాంగ్రెస్ నాయకులు రాజబహూదర్ రెడ్డి ,భూ రెడ్డి సంజీవరెడ్డి,చంద్రారెడ్డి, సామ ఉపేందర్,జటంగి గణేష్ యాదవ్,బద్దం ప్రశాంత్,సజ్జన్ నాయక్,ఏలిమినేటి ప్రశాంత్,బంటు బద్రీ,అబ్బాస్ అలీ,* సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ సేవదళ్ నియోజకవర్గ అధ్యక్షులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

కోదాడ, విశాలభారతి:

భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్బిఐ గవర్నర్ గా,ఆర్థిక మంత్రిగా 2004 నుంచి 2014 వరకు భారత దేశ ప్రధానిగా సుదీర్ఘకాలం సేవలు అందించారని ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి పథకాలను చేపట్టి దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధికి నిరంతరం వారు కృషి చేశారని వారి సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిడతల శ్రీను, కాంపాటి శ్రీను, దేగ శ్రీధర్ కౌన్సిలర్లు కోటిరెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, నిరంజన్ రెడ్డి, కర్రీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

■ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, సంజీవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, సురేందర్ గౌడ్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయి

■ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదురి శంకర్ రెడ్డి

శాలిగౌరారం,విశాలభారతి:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు భారతదేశనికి ప్రధానిగా మన్మోహన్ సింగ్ విశిష్ట సేవలు అందించారని, ప్రపంచ ఆర్థిక సంక్షేమ సమయంలోని ఆయన ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయన్నారు. భారతదేశ గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుని వెంకటయ్య ,పిఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి కొమురయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు చింత ధనుంజయ,తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపి నాథ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్, మైనారిటీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.....

బాల్కొండ,విశాలభారతి

భీమ్‌గల్ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు పంపిణీ చేశారు.శుక్రవారం పట్టణంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవతో మంజూరైన 16 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందని అన్నారు.అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్ తో పాటు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.ఈ సందర్భంగా లబ్దిదారులు సిఎం రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య,పర్స అనంతరావు,మల్లెల లక్ష్మణ్,వాక మహేష్,సుంకరి సురేష్, సిహెచ్.గంగాధర్,బోర్ లింగం,సాయి బాబా,తోట సతీష్,నవీద్,జిషాన్,ధనిష్, గంగం నరేష్,మొండి దినేష్,భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి దిగ్భ్రాంతి గురి చేసింది

సూర్యాపేట, విశాల భారతి

మాజీ ప్రధానమంత్రి ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త మన్మోహన్ సింగ్ మరణం దేశం యావత్తుకు దిగ్బ్రాంతి గురిచేసిందని సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేశ్ తెలిపారు. శుక్రవారం సుధా బ్యాంకు ఆవరణలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వేసి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక సరళీకృత విధానాలను భారత దేశంలో అనుసరింపజేసి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షింపజేసి పునారిల్లుతున్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి దేశ ప్రధానిగా ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ రోజున భారతదేశ ప్రపంచంలోనే ఐదవ గొప్ప ఆర్థిక శక్తిగా ఎదగడానికి బీజాలు వేసి, పునాదులు వేసి క్రమశిక్షణ ,ఆర్థిక వైద్యుడిగా ఎంతో పరిజ్ఞానం కలిగి మన దేశానికి ఎనలేని సేవలు చేశారని అందుకు సుధ బ్యాంకు ఘనమైన నివాళులర్పిస్తుంది అని అన్నారు. వారు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా జీవితాంతం ఆర్థిక రంగంలో పనిచేసి దేశానికి ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి వారు చేసిన సేవలను భారతదేశము కొనియాడుతు నివాళులు అర్పిస్తుందని తెలిపారు. అమలులో అన్న ఆధార్ కార్డు, సమాచార హక్కు చట్టం మొదలైనవి ఎన్నో కొత్త విధానాలను ప్రవేశపెట్టి ప్రపంచ పటంలో భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాలని గుర్తించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు రవీందర్ రెడ్డి, మాధవి, సైదులు, సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## పూటకో పార్టీ మారేవారు విమర్శించడంతగదు

ఆమనగల్లు, విశాల భారతి :



కాంగ్రెస్ లో ఉంటూ పూటకో పార్టీ ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చే గొడుగు వెంకటేశ్ 20 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహను విమర్శించే అర్హత లేదని ఆమనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వసుపుల శ్రీకాంత్ చెప్పారు. ఆయన మాట్లాడుతూ..ముందు నీస్థాయి, ఏ పార్టీలో ఉన్నావో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్ రాథోడ్, రఫీ, శేఖర్, సురేశ్ నాజర్ పాల్గొన్నారు.

# గొప్ప ఆర్థిక సంస్కర్తను దేశం కోల్పోయింది

- మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు
- పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పల వేణారెడ్డి

సూర్యాపేట, విశాల భారతి

గొప్ప ఆర్థిక సంస్కర్తను దేశం కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్)లో భారత దేశ మాజీ ప్రధానమంత్రి, డాక్టర్. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారని, 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికీ పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారని, పేదవాడి అభ్యున్నతి కోసం రూపొందిన విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలతో పాటుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి మన రాష్ట్ర కళను సాకారం చేసిన దార్శనికుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి

మునుగోడు, విశాల భారతి

భారతదేశానికి మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ విశిష్ట సేవలు అందించారని, ఆయనకు మరణం లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక అంజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆర్థికవేత్తగా, ఆర్బీఐ గవర్నర్ గా, దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక సేవలందించారని కొనియాడారు. దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భంలో తన ఆలోచనా విధానంతో అనేక సంస్కరణలు చేపట్టి దేశాన్ని కాపాడారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందించి రెండుసార్లు భారత ప్రధాని ఆయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పోలగోని సత్యం,జాజుల అంజయ్య గౌడ్, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, పాలకూరి యాదయ్య, మిర్యాల వెంకన్న, బూడిద లింగయ్య, జాల వెంకన్న, బోయపర్తి లింగయ్య, కుంభం చెన్నారెడ్డి, మాధగోని రాజేష్, పందుల నరసింహ, సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




# చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ శివరాంరెడ్డి

శాలిగౌరారం,విశాలభారతి:

శాంతి భద్రతల విషయంలో రాజీ పడొద్దని నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం చేసే తనిఖీ ల్లో భాగంగా శుక్రవారం శాలిగౌరారం పోలీస్ స్టేషన్ ని నల్లగొండ డి ఎస్ పి శివరాం రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పంక్షనింగ్,రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పని చేస్తూ, పిర్యాదు దారులతో మర్యాదగా నడుచుకోవాలని, కేసుల ను త్వరతగతిన పరిష్కరించాలని అన్నారు. ఇసుక రవాణా పట్ల,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవరించాలని పోలీస్ వారికి సూచించారు. కార్యక్రమంలో శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి,ఎస్ఐ డి సైదులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జనవరి 4, 5 తేదీల్లో బండల మల్లన్న జాతర

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికు ఆహ్వానించిన ఉత్సవ కమిటీ

పటాన్ చెరు,విశాలభారతి

జనవరి 4, 5 తేదీలలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ సమేతం మల్లికార్జున స్వామి (బండల మల్లన్న) జాతరకు హాజరుకావాలని కోరుతూ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


**పోచారం మల్లన్న జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్..**

పటాన్ చెరు మండలం పోచారం గ్రామ పరిధిలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. జనవరి 6, 7 తేదీలలో జాతర సందర్భంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని నిర్ణయం జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పోచారం మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపిటిసి బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'నిరుపేదలకు ఆసరా సీఎంఆర్ఎఫ్'

- 'ప్రభుత్వ పథకానికి చిన్నారుల చేయూత అభినందనీయం'
- 'భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి'

తుర్కయంజాల్, విశాలభారతి:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదలకు ఎంతో అండగా నిలుస్తోందని, ఇలాంటి పథకానికి చిన్నారులు విరాళాలు సేకరించి ఇవ్వడం అభినందనీయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ హెవెన్స్ కార్నర్‌లో ఉంటూ, మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న కూరపాటి సూర్య తేజ్ భట్, 6వ తరగతి చదువుతున్న కూరపాటి ధరణి తేజ్ భట్‌ను చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. విరాళాలు సేకరించిన అనంతరం త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి చిన్నారులు అందజేస్తారని తెలిపారు. గతంలోనూ ఈ చిన్నారులు కేరళలో తుఫాన్లు సంభవించినప్పుడు విరాళాలు సేకరించి ఆ స్కూల్ యాజమాన్యానికి అందించడం జరిగిందని, ప్రతి పౌరుడూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు. పిల్లలు చేస్తున్న మంచి పనిని అభినందించి ఆశీర్వదించారు. విద్యార్థులను వెన్నంటి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులైన కూరపాటి నరసింహారాజు, గీతాస్రవంతిని ఆయన అభినందించారు.



# జనవరిలోపు ఆసరా పింఛన్ ఇవ్వకుంటే ధర్నా చేస్తాం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పల, విశాల భారతి

దేవరుప్పుల మండలం, సీతరాంపురం గ్రామంలో ఆసరా పింఛన్ దారులతో కలిసి రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు సమావేశమయ్యారు. పెన్షన్ దారులకు ఆశ పెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి వారికి ఇస్తామన్నా పెన్షన్ వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు గ్యారంటీతో అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిందని, ఇప్పటికయినా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి 2000 పింఛన్ 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు వచ్చే నెలలోపు ఇవ్వాలని,లేకుంటే పాలకుర్తి నియోజకవర్గంలో ఆసరా పింఛన్ దారులతో కలిసి భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేయవలసి వస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, దేవరుప్పుల బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం ప్రకటించిన కాంగ్రెస్

నర్సింహులపేట, విశాలభారతి:

మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని, ఆయన మృతి పట్ల నర్సింహులపేట మండల కాంగ్రెస్ నేతలు శుక్రవారం సంతాపం తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ మాట్లాడుతూ భారతదేశం తన అత్యంత విశిష్ట నాయకులలో ఒకరైన డాక్టర్ మన్మోహన్ సింగ్ ని కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేస్తుందన్నారు. నిరాడంబరమైన మూలాల నుండి ఎదిగి, ఆర్థికవేత్తగా మన్మోహన్ ఎదిగారని కితాబిచ్చారు. ఆర్థిక మంత్రిగా సహా వివిధ ప్రభుత్వ పదవులలో పనిచేశారు. దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారు. పార్లమెంట్ లో ఆయన చేసిన ప్రసంగాలు అద్భుతమైనవి. భారత ప్రధానిగా ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ఆయన విస్తృతంగా కృషి చేశారు" అని రమేష్ ప్రశంసించారు. కార్మిక మంత్రిగా, రైల్వే మంత్రిగా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఆయన కేబినెట్ లో భాగమైనందుకు గర్విస్తున్నా. మాటల కంటే క్రియాత్మకమైన వ్యక్తి. దేశ నిర్మాణానికి ఆయన చేసిన అపారమైన కృషి భారతీయ చరిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను బయటపడే దిశలో ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో ఓ విప్లవాత్మక మైలురాయిగా నిలిచిపోయిందని. 1991లో ప్రారంభమైన ఆర్థిక మార్పులు భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చేసిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
26.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## యాదవ్ నిరాహార దీక్ష వాయిదా

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

భారతదేశానికి రెండు పర్యాయాలుగా ప్రధానమంత్రిగా ఎనలేని సేవలు చేసి పరమపదించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ కి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ రెండు పర్యాయాలుగా ప్రధానమంత్రిగా తన సేవలు అందించిన ఆ మహనీయుడు చనిపోయిన కారణంగా కేంద్రం ,రాష్ట్ర ప్రభుత్వాలు 7 రోజులు సంతాప దినాలు ప్రకటిచడంతో మహానియునికి నివాళులు అర్పిస్తూ...

నేడు మన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ లో చేపట్టిన యాదవుల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.




## ధ్యానంతో ఏకాగ్రత, సహనం పెరుగుతుంది

- పరిమళ పత్రి

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆనందమయ జీవితానికి ధ్యానం అవసరమని, ధ్యానంతో ఏకాగ్రత, సహనం పెరుగుతుందని ప్రపంచ ధ్యాన గురువు సుభాష్ పత్రీజీ కూతురు పరిమళ పత్రి అన్నారు. కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి కైలాసపురిలో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ధ్యానులు అధిక సంఖ్యలో పాల్గొని పత్రిజీ స్థల్ ను సందర్శించి ధ్యానంతో నివాళులు అర్పించారు. ఉదయము 5:00 కు ప్రాంత కాల జ్ఞానంతో మొదలైన వేడుకలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో కొనసాగింది. ఈ సందర్భంగా పరిమళ పత్రి మాట్లాడుతూ మనల్ని మనం అర్థం చేసుకోవడమే జీవిత ధ్యేయమని, మనిషి ఆయుష్ శ్వాస మీదనే ఆధారపడి ఉందన్నారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ లక్షలాదిమంది మాస్టర్లు కష్టపడితే కోట్ల మంది ప్రజలు స్వస్థత శాంతి ఆనందం పొందారని అన్నారు. ఈ ట్రస్ట్ సభ్యులు మాధవి, శ్రీరామ్ గోపాల్, రాంబాబు, నిర్మలాదేవి, సాంబశివరావు, శివప్రసాద్, లక్ష్మి, దామోదర్ రెడ్డి, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు



## పత్రీజీ సంకల్పం నెరవేర్చేందుకు కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో గల కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ ధ్యాన కేంద్రం వద్ద జరుగుతున్న పత్రీజీ మహా యాగం, ఉదయం 5 గంటలకు సంగీత వేణునాధ గానంతో ప్రాతఃకాల ధ్యానం అనంతరం గురు మాత స్వర్ణ మాల పత్రీ సందేశం అందించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై మాట్లాడుతూ పత్రిజీ చూపిన మార్గం నేడు ప్రపంచం మొత్తం వ్యాపించిందన్నారు. ప్రపంచ పటంలో కడ్తాల్ కు స్థానం కల్పించిన ఘనత అయనకే దక్కుతుందన్నారు. పిరమిడ్ ధ్యానులు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. ఈ వేడుకల్లో పాలు పంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజకీయ వత్తిడిలో ధ్యానం ఎంతో స్వాంతన ఇస్తుందన్నారు. హైదరాబాద్ తన ఇంటిపై పిరమిడ్ నిర్మాణం చేసి ప్రతీ రోజు ధ్యానం చేస్తున్నాని మాజీ ఎమ్మెల్యే చెప్పారు. భౌతిక స్థాయిలో అన్నదానం, ఆధ్యాత్మిక స్థాయిలో ధ్యానం ఎంతో గొప్పవి అని అన్నారు. ఎల్లప్పుడూ అందరి గురించి పత్రీజీ అలోచించే వారని, ఎవరు వచ్చినా అన్నం పెట్టిన తర్వాతే ధ్యానం చెప్పే వారని గుర్తు చేశారు.

# ధ్యాన ప్రచారం కోసం ఉద్యోగాన్ని వదలేసిన పత్రీజీ

- పత్రీజీ బోధనలతో మాంసాహారం నుంచి శాకాహారిగా మారాను
- ధ్యాన మహాయాగంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- విశ్వమంతా పరమాత్మ వ్యాపించి ఉన్నాడు
- పిఠాధీపతి శ్రీరాజరాజేశ్వర నంద
- ఆనాపాన సతిని అర్థమయ్యేలా బోధించిన పత్రీజీ
- వసుదైక ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరం నాగేంద్ర

**ఆమనగల్లు, విశాల భారతి :**






ప్రపంచంలో శాంతి కోసం పత్రీజీ తాను చేస్తున్న ఉద్యోగాన్ని వదలేసి విశేషంగా కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండలం జెడ్పీటీసీ సభ్యులు ధశరత్ నాయక్ తో కలసి పాల్గొని మాట్లాడుతూ తాను 1999 సంవత్సరంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాయని, గతంలో మాంసాహారిగా ఉన్న తాను పత్రీజీ బోధనలతో శాకాహారిగా మారానని తెలియజేసారు. అందిరికీ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, జ్ఞానాన్ని పంచుతూ మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత వైభవంగా జరుగుతోంది. యాగంలో 7వ రోజు శుక్రవారం యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. యోగా నిపుణులు వెంకటేశ్ యోగా ఆసనాలు, ప్రాణాయణం, ముద్రలు గురించి ధ్యానులకు చక్కటి అవగాహన కల్పించారు. వేదపఠనం నిర్వహించిన చైతన్య, మాస్టర్ తేజాలు ధ్యానులకు వేద జ్ఞానాన్ని అందిస్తున్నారు. మరోవైపు సంగీత నాధ ధ్యానం కార్యక్రమం ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. బ్రహ్మర్షి పత్రీజీ, స్వర్ణమాల పత్రీ అందించిన వీడియా సందేశాలు, ధ్యానులను అద్భుతమైన జ్ఞానాన్ని అందించాయి. ట్రూత్ ఫర్ యూత్ అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతలో స్ఫూర్తిని కలిగిస్తున్నారు. వసుదైక ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరం నాగేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యువతకు అద్భుతమైన జ్ఞానం లభిస్తుందని తెలిపారు. బుద్ధుడు బోధించిన ఆనసానసతి ధ్యానాన్ని పత్రీజీ అందిరికీ అర్ధమయ్యే విధంగా బోధించారని తెలిపారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ధ్యానాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలియజేసారు. తెలుగు రాష్ట్రాల పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. పిఎస్ఎస్ఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవరావు, కృష్ణా జిల్లా అధ్యక్షులు రాజకుమారి, విజయనగరం జిల్లా పిరమిడ్ మాస్టర్లు తమ బృందాలతో కలిసి వచ్చి తమ సందేశాలు ఇచ్చారు. తమ జిల్లాలో ధ్యానం విస్తరణకు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా, మెదక్ జిల్లా, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా, నారాయణపేట్, నిర్మల్ జిల్లాల అధ్యక్షులు పాల్గొని తమ జిల్లాలో ధ్యాన విస్తరణకు చేస్తున్న, చేపపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. పిఠాధీపతి శ్రీరాజరాజేశ్వర నంద స్వామి పాల్గొని తన సందేశాన్ని ఇచ్చారు. విశ్వమంతా పరమాత్మ వ్యాపించి ఉన్నాడని తెలిపారు. మన గురించి మనం తెలుసుకోవడానికి ధ్యాన మొక్కటే మార్గమని చెప్పారు. ధ్యానం చేసే ప్రతి వ్యక్తి ఆత్మస్వరూపులే అని తెలియజేసారు. ధ్యాన సాధన చేస్తే మనుసు స్థిరత్వం పొందుతుందన్నారు. ధ్యానాన్ని అందిరికి చేరువ చేసి గొప్ప వ్యక్తి ప్రతీజీ అని కొనియాడారు. అనంతరం శ్రీరాజరాజేశ్వర నంద స్వామిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. థర్డ్ ఐ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ఎం.శ్రీధర్, ధ్వారకానాథ్, రామాచారి, స్వర్ణలత, అల్లాభక్షు, గీతాబాలనీ పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. థర్డ్ ఐ అంటే ఏమీటి, ధ్యానం ద్వారా థర్డ్ ఐ ని ఎలా జాగృతం చేయాలి, థర్డ్ ఐ తో ఏమీటి ప్రయోజనాలు, అనే విషయాల గురించి వివరించి ధ్యానులకు అద్భుతమైన జ్ఞానాన్ని అందించారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గం మానాల గ్రామంలో మండల అధ్యక్షుడు జలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థిక రంగంలో ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. అలాంటి మహా నాయకుడి మరణం తీరని లోటు అని చెప్పారు.పార్టీ కష్టకాలంలో పార్టీ రథసారధిగా పార్టీ కోసం,అదేవిధంగా ప్రధానిగా దేశ ప్రజలకు హక్కులు కల్పించడంలో మన్మోహన్ సింగ్ ఆలోచన చిత్తశుద్ధి ఎన్నటికీ మరువలేనివని తెలిపారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి దేశ ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని తెలుసుకునే స్వేచ్ఛను హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూలి దొరకని రోజుల్లో 100 రోజులు ఉపాధి హామీ పనిని తీసుకువచ్చారని తెలిపారు.అమెరికాతో అను ఒప్పందం ,మరి ముఖ్యంగా చిన్న భిన్నంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ఒక సరైన మార్గంలో పెట్టి ప్రతి ఒక్క భారతీయుడు తలెత్తుకునే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన 10 సంవత్సరాల ప్రధాని కాలంలో రూపాయి విలువను ఏ మాత్రం తగ్గకుండా చూశారని, దేశ చరిత్రలో మన్మోహన్ సింగ్ కంటే ముందు, మన్మోహన్ సింగ్ తర్వాత అని చెప్పుకునే విధంగా చేశారని అన్నారు. మౌనంగా ఉంటూనే దేశ ప్రజల అభివృద్ధి కొరకు దేశ అభివృద్ధి కొరకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని మానాల మోహన్ రెడ్డి కొనియాడారు. గిరిజనుల పక్షాన నిలిచి వారికి పోడు భూముల పట్టాలు అందించిన వ్యక్తి అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు ఎన్నటికి మరువలేనివని దేశం ఒక మంచి ఆర్థికవేత్తను, సలహాదారున్ని, మంచి మనిషిని కోల్పోయిందని తెలిపారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ మానాల మోహన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.



## గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

- రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవాలి
- పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పల వేణారెడ్డి.

**సూర్యాపేట, విశాలభారతి**

గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడాపోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.శుక్రవారం పిల్లలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నుండి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు కొప్పుల వేణారెడ్డి మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటో లోగోతో కూడిన టీ షర్ట్స్ అందించారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడారు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు.స్వతహాగా ఫుట్ బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారుల ను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని సైతం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు.క్రీడలకు, క్రీడాకారులకు నిలయమైన సూర్యాపేట జిల్లా ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగ అవశాశాలు పొందారన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి మన్మోహన్ సింగ్

**ఆమనగల్లు, విశాల భారతి :**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆమనగల్లు మండలం కాంగ్రెస్ పార్టీ మండల తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య ఆధ్వర్యంలో తీవ్ర సంతాపాన్ని తెలిపారు. టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.. మన్మోహన్ సింగ్ మరణంతో దేశంలో ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు. దేశ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు విశేష కృషి చేశారని, దుఃఖ దృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, బిచ్చ నాయక్, జిల్లా నాయకులు హలీం, నారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుకండె పాండు రంగయ్య , వస్పుల శ్రీశైలం, విజయ్, బలరాం, ఎన్ఎస్యుఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఫరీద్, బాబా, ఖాదర్, కరీం, రహీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, మీడియా కన్వీనర్లు నాజర్, బాబా, విజయ్ రాథోడ్, మహేష్ అంజత్,శ్రీను,మల్లేష్ నాయక్ గాజుల శ్రీను రామకృష్ణ హరిలాల్ సురేష్‌నాయక్ శేఖర్ గౌడ్ రఫీ నరసింహ మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతిపత్రం

**దేవరుప్పల విశాల భారతి**

దేవరుప్పుల మండల కేంద్రంలోని నేషనల్ హైవేపై సెంట్రల్ లైటింగ్ పని చేయడం లేదని, సెంట్రల్ లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి సమయంలో వచ్చే వాహనాల ద్వారా కాలినడకన పోయే వారికి ప్రమాదాలు జరుగుతున్నవి కాబట్టి వీలైనంత త్వరగా లైటింగ్ ఏర్పాటు చేయగలరని దేవర్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోషల్ మీడియా లోడంగి అశోక్ యాదవ్, ఎన్ఎస్



యుఐ మండల అధ్యక్షులు కొంగరి. ఉమేష్ ,తోటకూరి సంతోష్, కారుపోతుల విజయ్, ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. ఈ సినిమా వచ్చే 2025 సంక్రాంతికి విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన విడాముయర్చి సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ అంచనాలను నెక్ట్స్ లవెల్‌కు తీసుకెళుతూ మేకర్స్ ఈ మూవీ నుంచి 'సవదీక' అనే ఫాస్ట్ బీట్ ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ శుక్రవారం రోజున విడుదల చేశారు. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్బ్ ట్యూన్‌తో సవదీక సాంగ్‌ను కంపోజ్ చేశారు. ఆంథోని దాసన్ పాడిన ఈ పాటను అరివు రాశారు. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను, వైవిధ్యమైన చిత్రాలతో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను నిర్మిస్తోన్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. యాక్షన్ కింగ్ అర్జున్, త్రిష ప్రధాన పాత్రల్లో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కసండ్ర, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు.



## 'విడాముయర్చి' సాంగ్ రిలీజ్



## 30న 'సంక్రాంతికి వస్తున్నాం' సాంగ్ రిలీజ్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మొదటి రెండు పాటలకు చార్ట్‌బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగల్ గోదారి గట్టు గ్లోబల్ టాప్ 20 వీడియోస్ లిస్టు లో ప్రవేశించగా, సెకండ్ సింగిల్ మీను కూడా అన్ని మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. మేకర్స్ థర్డ్ సింగల్ బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 30న పొంగల్ సాంగ్ ని రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ హీరో వెంకటేష్, హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కలర్ ఫుల్, సిగ్నేచర్ డ్యాన్స్ మూమెంట్ తో కనిపించడం అదిరిపోయింది. ఈ సాంగ్ కోసం భీమ్స్ సిసిరోలియో సంక్రాంతి ఫెస్టివల్ వైబ్ ని హైలైట్ చేసే మరో అద్భుతమైన నెంబర్ ని కంపోజ్ చేశారు. విక్టరీ వెంకటేష్ స్వయంగా ఈ పాట పాడటం బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. ఈ ఎనర్జిటిక్, కలర్‌ఫుల్ నంబర్ కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సాంగ్ సినిమా మెయిన్ హైలైట్‌లలో ఒకటిగా ఉంటుంది.



## పూజా ఇదేం మాస్

బుట్ట బొమ్మ పూజా హెగ్డే కెరీర్ దాదాపు ముగిసింది.. ఇక అమ్మడు ఏం చేసినా అవకాశాలు రావనుకున్న వారందరికీ ఆమె చేస్తున్న సినిమాల లిస్ట్ చూసి ఫ్యూజులు అవుట్ అయ్యాయి. తెలుగులో రాధే శ్యాం, ఆచార్య.. తమిళ్ లో బీస్ట్.. హిందీలో కిసి కా భాయ్ కిసి కి జాన్ ఫలితాలన్నీ నిరాశ పరచడంతో పూజా హెగ్డే కెరీర్ రిస్క్ లో పడింది. గత రెండేళ్లుగా పూజా కి అసలే మాత్రం టైం కలిసి రాలేదు. ఐతే అమ్మడు మాత్రం ఏమాత్రం కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వకుండా ఉంటూ వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో దేవా సినిమా చేస్తున్న పూజా హెగ్డే ఆ సినిమాతో తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. ఐతే అనూహ్యంగా పూజాకి వరుస సినిమా ఛాన్స్ లు వస్తున్నాయి. ఇప్పటికే సూర్య రెట్రోలో ఛాన్స్ దక్కించుకున్న పూజా హెగ్డే నెక్స్ట్ దళపతి విజయ్ చివరి సినిమాలో కూడా అవకాశం పట్టేసుకుంది. అదే తమిళ్ లో లారెన్స్ తో కలిసి కాంచనా 4లో కూడా ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. కోలీవుడ్ లో ఒకేసారి 3 సినిమాల ఆఫర్ అందుకున్న పూజా బేబ్ ఆ సినిమాతో అదరగొట్టబోతుందని చెప్పొచ్చు. ఇక మరోపక్క హిందీలో కూడా పూజా నెక్స్ట్ వరుణ్ ధావన్ చేస్తున్న సినిమాలో కూడా ఆమె నటించబోతున్నట్టు తెలుస్తుంది. Also Read - వరుస ఫ్లాప్స్ పడ్డా 'లక్కీ మీనాక్షి' ఇదే కాకుండా తెలుగులో ఎస్.ఎల్.వి సినిమాస్ నిర్మిస్తున్న సినిమాలో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తుండగా ఆ సినిమాలో కూడా పూజా హెగ్డే లక్కీ ఛాన్స్ పట్టేసిందట. ఇలా వరుసగా ఐదారు సినిమాలతో పూజా కంబ్యాక్ ఒక రేంజ్ లో ఉండబోతుందని అనిపిస్తుంది. మొన్నటిదాకా చేతిలో సినిమాలు లేక డైలమాలో ఉన్న పూజా ఇప్పుడు ఒకేసారి సినిమాలన్నీ రావడంతో ఫుల్ హ్యాపీగా ఉంది. పూజా హెగ్డే ఈ మాస్ విధ్వంసం చూస్తే మాత్రం ఫ్యాన్స్ అంతా కూడా ఫుల్ ఖుషి అవుతున్నారు. పూజా బేబి ఈ సినిమాలతో మరోసారి తన సత్తా చాటనుంది. ఐతే ఇందులో కొన్ని పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఐతే పూజా హెగ్డే మాత్రం తన గ్లామర్ తో ఆడియన్స్ కి మరోసారి ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నట్టు తెలుస్తుంది. ఐతే అంతా బాగుంది కానీ అమ్మడు తెలుగులో కూడా వరుస సినిమాలు చేస్తే చూడాలని అమ్మడి తెలుగు ఫ్యాన్స్ కోరుతున్నారు.



## శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'కు మంచి రెస్పాన్స్ వస్తోంది

### హీరోయిన్ అనన్య నాగళ్ల

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, రవితేజ మహాదాస్యం ప్రధాన పాత్రల్లో నటించిన థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేశారు. డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అందరినీ అలరించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరోయిన్ అనన్య నాగళ్ల మాటాడుతూ..అందరికీ నమస్కారం. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ కు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాతో పాటు నా పాత్రకు కూడా అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలు ఒకెత్తు.. ఇందులో చేసిన రోల్ మరో ఎత్తనే రెస్పాన్స్ రావడం చాలా హ్యాపీగా వుంది. కొత్త ప్రయత్నం చేస్తే తెలుగు ఆడియన్స్ సపోర్ట్ చేస్తారని మరోసారి ఈ సినిమాతో రుజువైయింది. మంచి థ్రిల్ ఇచ్చే ఫిల్మ్ ఇది. చుసిన ఆడియన్స్ సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అంటున్నారు. మన రూట్స్ తో పాటు థ్రిల్ ఇచ్చే సినిమా ఇది. ఈ హాలీడేస్ లో ఫ్యామిలీస్ తో కలసి సినిమా చూడండి. తప్పకుండా థ్రిల్ అవుతారు' అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమాని సపోర్ట్ చేసిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఒక మంచి సినిమా తీశారు, మంచి ప్రయత్నం చేశారు అని ప్రేక్షకులు చెప్పడం చాలా ఆనందం ఇచ్చింది. సినిమా చూసిన ఆడియన్స్ స్క్రీన్ ప్లే చాలా అద్భుతంగా ఉంది, చివరి 40 నిమిషాలు కట్టిపడేస్తుంది, సీట్ థ్రిల్లర్ అని ప్రశంసలు కురిపించడం ఆనందంగా ఉంది. . ఈ శని, ఆదివారం కూడా ఈ సినిమాని ఇలానే సపోర్ట్ చేసి ఇంకా మంచి నెంబర్స్ మాకు ఇచ్చి ఒక సక్సెస్ఫుల్ ప్రాజెక్ట్ తో బయటికి వచ్చేలా మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాం. థాంక్యూ'అన్నారు. ర్మాత వెన్నపూస రమణారెడ్డి మాట్లాడుతూ.. మొదటి ప్రయత్నంలోనే సక్సెస్ సాధించానని నుకుంటున్నాను. మేము ఊహించిన దాని కంటే రెస్పాన్స్ చాలా బెటర్ గా ఉంది. ఇలానే కొనసాగించాలని అనుకుంటున్నాను. థాంక్యూ' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.